29.11.1994 14 పేజీలు, సంపుటి : 66, సంచిక : 47, విడిప్రతి : రు. 2.00 లు ఎన్నికల ప్రత్యేక అనుబంధం Regd No. HNL. 18

జమీన్ రైతు

సరిక్రొత్త రుచులలో తయారు చేయబడుచున్న
విజయతీపివక్కపొడి - స్పెషల్‌వక్కపొడి
రుచి చూడండి! మళ్ళీ మళ్ళీ అదే కావాలంటారు.
విజయ వక్కపొడి
ట్రంకు రోడ్డు, నెల్లూరు, ఫోన్: 23372

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి





గుడిలో దేముడికంటే మిన్నగా తాను కొలిచే ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు తన ఇంటికి వచ్చాడన్న తన్మయత్వంలో, ఆ దేముడే ప్రత్యక్షమైన తాదాత్మ్యతతో హారతి పట్టి, పూర్ణకుంభంతో స్వాగతిస్తున్న పెళ్లకూరు రామచంద్రారెడ్డి; పివిని నెల్లూరుకు తీసుక వచ్చిన హెలికాప్టరు, రాక్షసి డేగవలె పెరేడ్‌గ్రౌండ్‌లో దిగుతున్న దృశ్యం, సిద్ధంగా వున్న కార్ల బారు.

# తేల్చి చెప్పడం కష్టంగా వుంది!

పాతకులు క్షమించాలి; పోలింగ్ రెండు రోజుల వ్యవధికి చేరిన సమయంలో కూడా అభ్యర్థుల విజయావకాశాలపై స్పష్టమైన అంచనాలు, అభిప్రాయాలు వ్యక్తం చేయలేని అశక్తతను మన్నించాలి. మాకూ కొరతగానే వుంది - ఎన్నికలపై స్పష్టమైన తుది మెరుపు లేమిటో వెల్లడించ లేక పోవడం! కానీ, ఏమి చేస్తాం? పరిస్థితి అట్లా వుంది. ఓటరు నుంచి ఎటువంటి అభిప్రాయమూ సూచన మాత్రంగా కూడా వ్యక్తం కావడం లేదు. గుంభనంగా వుండి పోతున్నారు. బయటపడి ఏదీ చెప్పడం లేదు. ఇప్పటికెన్నో ఎన్నికలు చూశాం; కాని ఈనాటి వలె ఓటరు తన ఓటు గుట్టును దాచినంతగా మునుపెప్పుడూ చేయలేదు; ఇంత రహస్యంగా ఎప్పుడూ వ్యవహరించలేదు.

ఓటరులోని రాజకీయ పరిణతి ఇందుకొక కారణమైతే, శేషన్ ఆంక్షలతో జరుగుతున్న సరిక్రొత్త ఎన్నికల తీరు రెండవ కారణం. ఓటరులో చాలా చైతన్యం వచ్చింది. రాజకీయ ఉద్యమాల వల్లనే కాక, ఆర్థికంగా పేదవాడు కూడా తన కాళ్ల మీద తాను నిలబడి బ్రతక గలనన్న ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడంతో, ఎవరి అదుపాజ్ఞలకు అందకుండా ఎదిగి పోయాడు. పెద్ద రైతు చెప్పిన ప్రకారం ఓట్లేసే గ్రామాలు ఈ రోజు జిల్లా అంతా వెతికినా పదికి మించి దొరకడం లేదు. ఎవరి చేతిలోనూ ఎవరి ఓట్లూ లేవు. ఆర్థిక తారతమ్యం లేకుండా తనుగా ఆలోచించి నిర్ణయం తీసుకొనే దశకు ఎదిగి పోయాడు ఓటరు. ఆ ఆలోచనాంశాలు వేరు కావచ్చు. కొందరు రాష్ట్ర స్థాయిలో పార్టీల పరిస్థితి పట్టించు కొంటే, వాటి విధానాలు, పథకాలకు ప్రభావితు లౌతుంటే; ఇంకొందరు అభ్యర్థుల పరిధిలో, తమ తమ గ్రామాలు, ప్రాంతాల నాయకుల ప్రవర్తన, సమస్యల ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటు న్నారు. ఇది వరకటి వలె 'బ్లాక్ ఓట్లు' - అంటే ఓట్లరాశి - ఇప్పుడు లేవు. ఫలానా గ్రామంలో ఫలానా నాయకుడు ఫలానా అభ్యర్థికి పని చేస్తున్నాడు కాబట్టి, ఇన్ని వందల ఓట్లిట్లా పడతాయన్న లెక్కలకు ఆసరా లేదు. అందువల్లే ఫలితం వూహించడం కష్టంగా వుంది.

ఇంకొక ప్రక్క శేషన్ ఆంక్షల వల్ల ఎన్నికల ఉద్రిక్తత పెరగలేదు. కార్లు, జెండాలు, బ్యానర్లు, కటౌట్లు, ఆర్చీలు, కార్యాలయాలు, నాయకుల సభలు, హోరెత్తే మైకుల గోల వంటివి వుంటే, తనకు ఆసక్తి కల్గిన అభ్యర్థి లేదా పార్టీ పట్ల ఓటరు తనకు తెలియకుండానే ఆకర్షింపబడే వాడు. ఎక్కడో తప్ప, సాధారణంగా గెల్చే అవకాశం వున్న అభ్యర్థి ఆఫీసులోనే సందడి కన్పడేది - అభిమానం ప్రదర్శించడానికి అడిగి మరీ జెండాలు, గిండాలు తీసుక వెళ్లేవారు.

> **కాంగ్రెస్ ఖాయం!**
>
> రాపూరు, ఆత్మకూరు, వెంకటగిరి
>
> **దేశం గ్యారంటీ**
>
> కోవూరు, గూడూరు, నెల్లూరు
>
> **ఎటూ చెప్పలేం!**
>
> సర్వేపల్లి, అల్లూరు, కావలి ఉదయగిరి, సూళ్లూరుపేట

ఆ స్పందన అంచనాలకు ఒక సూచనగా వుండేది. శేషన్ పుణ్యాన ఆ అవకాశమూ లేదు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసుకోవడం తప్ప, గుట్టు చప్పుడు కాకుండా వీధిలో నడుస్తూ దండం పెట్టడం తప్ప ఎంత కొమ్ములు తిరిగినా అభ్యర్థి అయినా, చేయగల్గిన, చూపగల్గిన దర్జాలు లేవు. దానితో ఓటర్లు తమ ఇంటికి వచ్చిన అభ్యర్థిని హలో అనడం తప్ప, తమ అభిమానాన్ని, ఆసక్తిని ఏ రూపంలోనూ వ్యక్తం చేయలేక పోతున్నారు.

ఈ నిరామయ, నిర్జీవ వాతావరణంలో ఎన్నికల ఫలితాలు వూహించడం ఎట్లా? తేల్చి చెప్పడం ఎట్లా? మేమే కాదు - తలలు పండిన రాజకీయ పండితులు కూడా చేతులు వెల్లికల వేస్తున్నారు. మా వల్ల కాదు బాబో అని దండం పెట్టేస్తున్నారు.

కాని, ఎన్నికలన్నాక వూహలు తప్పవు; అంచనాలు కట్టకుండా మనసు వూరుకోదు. జిల్లా అంతా ఒకటికి నాలుగు పార్లు తిరిగి, సాధ్యమైనన్ని పల్లెటూళ్లను, ఓటర్లను కలిసి, ఎంతో కష్టం మీద మేము తేల్చిన విషయం - ఈసారి ఏఏ స్థానంలో ఏఏ అభ్యర్థి గెలుస్తాడో చెప్పడం అలివి కాదన్న నిజం. ఇప్పటి వరకు చేసిన అధ్యయనాన్ని బట్టి, జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం గాలి మహా ప్రచండంగా వీస్తోందని అర్థమౌతూంది. అవకాశం లభించక ఆ ప్రభంజనం బయట పడడం లేదు కాని, లోలోపల ఓటర్ల మనస్సుల్లో గిరికీలు కొడ్తున్నది; సుడి తిరుగుతున్నది. పోలింగ్ నాటికి, బూతల దగ్గర ఆ పెనుగాలి ఉధృతంగా బయట పడవచ్చునన్పిస్తున్నది.

అయితే నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం గాలి ఎంత జోరుగా వీచినా, పటిష్టమైన, సుదృఢమైన కోట వంటి కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఒకటి వుంది. 1985 ఎన్నికల్లో ఆ విషయం స్పష్టంగా వ్యక్తమైంది. అప్పుడు వీచిన తెలుగుదేశం గాలి ప్రళయ సమమైనది; రాష్ట్ర మంతటా కాంగ్రెస్ తుడిచి పెట్టినది. కాని, ఆ హోరు గాలిలోనూ, అభ్యర్థులు దిట్టంగా వుండిన చోట కాంగ్రెస్ సురక్షితంగా నిలదొక్కుకో గల్గింది. అప్పుడు జిల్లాలో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెల్చారు. అంతటి అననుకూల వాతావరణంలోనే కాంగ్రెస్‌ను బ్రతికించిన జిల్లా.

కొరవ 3 పేజీలో






# కోవూరు నియోజక ఓటర్లకు మనవి!

ఓట్ల పండుగనాడొచ్చి
ఏమేమో చెప్పి
అదృశ్యమైపోయే
రాజకీయవాది కాదు
మన దేవకుమార్‌రెడ్డి



అందరి సమస్యలు
అందరి మేలుకోసం
ఐదేళ్ళ పాటు పాటు పడే
ప్రజా ప్రతినిధి
మన దేవకుమార్‌రెడ్డి

ఒక్క రోజు మెప్పించే
మాయలు కావాలా?
ఐదేళ్ళపాటు
సేవించే త్యాగ
నిరతులు కావాలా?



స్థానికుడు కావాలా?
విజిటింగ్ ప్రొఫెసర్‌లా
తళుక్కుమన్నే
ప్రజాప్రతినిధి కావాలా?

పదవిలేకనే ప్రజాసేవకు అంకితమైన **చేవూరు దేవకుమార్‌రెడ్డికి** హస్తం గుర్తుపై
ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి.

నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వెన్నుపోట్లకు తావివ్వకుండా
వైషమ్యాలు ప్రక్కనబెట్టి, పార్టీక్షేమమే ధ్యేయంగా పెట్టుకుని, హృదయపూర్వకంగా
పనిచేయండి. అభ్యర్థికి సహకరించండి. కాంగ్రెస్‌కు విజయం చేకూర్చండి.

- పి. సునీల్‌కుమార్‌రెడ్డి.

# తమ వెన్నుపోట్లతో నేత మగొంతుకు ఉరి

ఇప్పుడు విచారిస్తుందా అన్నది ప్రశ్న.

ఈ కోణం నుంచి ఆలోచించి వప్పుడు కాంగ్రెస్ విరాశ పడవలసిన, తెలుగుదేశం ఎగిరి గంతేయ వలసిన పరిస్థితేమీ లేదు. 1989 లో వలె విశ్రాంతి మీరి, పరస్పర సహకారంతో కాంగ్రెస్ వారులంధరూ సమైక్యంగా పని చేసి వుంటే, కాంగ్రెస్ గెలుపు పట్ల ఇంత సంశయం, సందేహం

మొదటిపేజీ కొరవ

వుండేవి కావు. కాని, దురదృష్టవశాత్తు మాగుంట సుబ్బరామ రెడ్డి గారు దూరాలోచన లేక, రాజకీయాను భవం లేక తాత్కాలిక ఆవేశంతో సామూహిక కాంగ్రెస్ విధ్వంస కాండకు బీజాంకురం వేశారు. కాంగ్రెస్ గెలుపుకు ఒక వరం వలె ఉపకరించ వలసిన తన వనరులను తెలుగుదేశం అభ్యర్థులకు

వేలు. అప్పటికీ, ఇప్పటికీ మధ్య తరగతి వర్గాలలో కాంగ్రెస్ పట్ల అభిమానం తగ్గలేదు. ఉద్యోగులు ఇంకా తెలుగుదేశాన్ని ద్వేషిస్తూనే వున్నారు. రెండు రూపాయల బియ్యం వంటి ఆకర్షణతో పేదలు ప్రక్కకు మొగ్గినా, నికరమైన కాంగ్రెస్ ఓట్లతో శ్రీ ప్రసన్న రెడ్డి గెల్చి తీరాలి. 1985లో కేవలం 47 వేల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలుపొందారు కె.వి. సుబ్బారెడ్డి. అంటే, 1989కి. అప్పటికి 20 వేలు జారిపోయినా కాంగ్రెస్ గెలుపుకు సందేహం వుండకూడదు. అప్పట్లో జెకె వలె, ఇప్పటి ప్రసన్న రెడ్డి పాపులర్ అభ్యర్థి. మూడేళ్లకు పై నుంచి వ్యాపార పరంగా, రాజకీయ పరంగా ఉదారంగా విరాళాలిచ్చే వదాన్యుడుగా ప్రసన్న రెడ్డి నెల్లూరు ఓటర్లకు చిరపరిచితుడు. మాగుంట సంస్థల నిర్వాహకుడుగా ఆయనకు మంచి పేరుంది.

ఇన్ని అనుకూలతలున్నా, మానుకొంటారని ఎదురు చూసిన ఆనం వర్గం, మాగుంట వారిలో ఆ ఆలోచనేదీ కన్పించక పోవడంతో

> **నెల్లూరులో ప్రసన్నరెడ్డిపట్ల ధనికుడన్నభయం, రమేష్‌రెడ్డికి మధ్యతరగతి ప్రతినిధిగా ఆదరణ**

ప్రతీకారం ప్రారంభించారు. దీనితో ఒక్కసారిగా రమేష్ రెడ్డి ఎన్నికల ఒక్కగానొక్క సీటు పై పడి తీరుతుందని వారు గ్రహించ లేకపోయారు. గ్రహించ లేదనడం కంటే, దానికి పెద్ద ప్రాధాన్యత ఇవ్వలేదనడం నిజం. ప్రాధాన్యత ఇచ్చి వుంటే, తమకు శత్రువులైన ఆనం వారిని వదిలేసినా, తమతో ఇప్పటికీ స్నేహ సంబంధాలు కల్గిన జనార్దన రెడ్డి, దేవకుమార్ రెడ్డి, సివి శేషారెడ్డి, వంటి వారిని సహాయం అభ్యర్థించి వుండేవారు. తమ విరాళాల ద్వారా తమకున్న పాపులారిటీ ముందు ఇవన్నీ అప్రధాన విషయాలని పొరబడ్డారు.

ఆ పొరపాటే ఇప్పుడు ప్రాణం మీదకు తెచ్చింది. జనంలో స్పష్టంగా కన్పడుతున్న మార్పు చూస్తే ప్రసన్న రెడ్డి విజయంకే కష్ట సాధ్యమన్పిస్తున్నది. రెండు రోజులుగా మాగుంట సుబ్బరామ రెడ్డి గారు స్వయంగా జీపులో తిరిగి ప్రచారం

సాధారణ పరిస్థితులలో అయితే సివి శేషారెడ్డి సర్వేపల్లిలో సులభంగా గెల్చి వుండాలి. గత ఎన్నికలలో ఆయన మెజారిటీ 13 వేలు. 1985 లో అనాటికి అనామక కాంగ్రెస్ అభ్యర్థిగా రంగ ప్రవేశం చేసి, ఎవ్వరి సహాయం లేకుండా వంటరి పోరు చేసిన ఈనాటి విఖ్యాత యువజన నాయకుడు కె. విజయకుమార రెడ్డి కూడా 29 వేల ఓట్లు తెచ్చుకున్న నియోజక వర్గం ఇది. 1983 లో కాంగ్రెస్‌కు నీళ్లు పుట్టక పోవడమే కాదు - శేషారెడ్డి మీద వ్యక్తిగత కక్షతో సర్వశక్తులూ ఏకమైనా కాంగ్రెస్‌కు 28 వేల ఓట్లు వచ్చాయి. 1991 పార్లమెంట్ ఎన్నికలలో కూడా ఇక్కడ కాంగ్రెస్‌కు 5 వేల మెజారిటీ వచ్చింది.

వీటన్నింటినీ మించినది - సి.వి. శేషారెడ్డి వ్యక్తిగతంగా, నియోజక

# సన్నజనం ఐక్యతే సి వి శేషారెడ్డిని గట్టెక్కించాలి!

అందించి, ప్రతి నియోజక వర్గంలోనూ సమస్య తెచ్చి పెట్టారు. దాని దుష్ఫలితం ఏమిటో ఎన్నికల తర్వాత కాని అర్థం కాదు.

ఇంత సంశయాత్మకంగా వున్నప్పటికీ, జిల్లాలోని పదకొండు నియోజక వర్గాలలో మూడు కాంగ్రెస్, మూడు తెలుగుదేశం గెల్చుకో గలవని నికరంగా తేల్చి చెప్పడం తొందరపాటు కాదన్పిస్తున్నది. ఐదు నియోజక వర్గాలలో మాత్రం పోటీ నువ్వా, నేనా అన్నట్లుగా వుంది.

కాంగ్రెస్ గెలుపు ఖాయం అనుకోదగిన నియోజక వర్గాలు - రాపూరు, వెంకటగిరి, ఆత్మకూరు.

తెలుగుదేశం విజయం గ్యారంటీగా భావింప బడుతున్న స్థానాలు - నెల్లూరు, కోవూరు, గూడూరు.

విజయం సందేహంలో ఎందుకు పడింది? అదే విచిత్రం. ప్రసన్న రెడ్డి ధనిక వర్గం దర్పానికి సూచనగా గుర్తింప బడితే, తెలుగుదేశం అభ్యర్థి శ్రీ టి. రమేష్ రెడ్డి మధ్యతరగతి ప్రతినిధిగా ఆదరింప బడుతున్నారు. 1989 లో జెకె గెలుపే ఈనాడు ప్రసన్న రెడ్డికి అననుకూలత ఆయన ధనికుడు కావడం, సాదా జనానికి అందుబాటులో వుండడనే అపఖ్యాతి తెచ్చుకోవడంతో, ధనికుడైన ప్రసన్న రెడ్డికి ఓటేయడానికి భయపడుతున్నారు. పేదలలోనే కాక, మధ్య తరగతి ఓటర్లలోనూ ఈ భయం వుంది.

రెండు సార్లు ఓడాడన్న సానుభూతి రమేష్‌రెడ్డికి వరం వలె ఉపకరిస్తున్నది. అన్న నుంచి నేర్చుకున్న విద్యతో మరింత గొప్పగా నటిస్తూ దాన్ని క్యాష్ చేసుకొంటున్నాడు రమేష్ రెడ్డి. మునిసిపల్ ఛైర్మన్‌గా టౌన్‌లో మంచి పనులు చేశాడన్న ప్రచారం బాగా వుంది. ఇవన్నీ ఓటర్లను ఆకర్షిస్తున్నాయి.

యంత్రాంగం వ్యవస్థీకృతమై పోయింది. పోలింగ్ ఏజెంట్లను వెతుక్కునే శ్రమ

> **సర్వేపల్లిలో మాగుంట,జెకె విద్రోహంపైన పేదలలోనిరసన; చివరికిదే గెలుపునుప్రభా వితంచేస్తుందా?**

తప్పింది.

ఇది మాగుంట వారి స్వయం చేస్తున్నా ఫలితం కన్పించడం లేదు. తాము పోషించిన ముస్లింలలోనే వారికి వ్యతిరేకత వస్తున్నది.

బిజెపి అభ్యర్థి శ్రీ శంకర నారాయణ కాంగ్రెస్ ఓట్లను బాగా చీలుస్తున్నారు. బ్రాహ్మణులు, వైశ్యులో ఆ చీలిక స్పష్టంగా కన్పిస్తున్నది. కాంగ్రెస్‌కు ఇది మరీ పెద్ద దెబ్బ.

ఈనాటి పరిస్థితి పరిశీలిస్తే - నెల్లూరు సీటులో గెలుపు రమేష్ రెడ్డిదే ననిచెప్పాలి. చివరి రోజు పేదల కాలనీలలో డబ్బు పంపకం జరిగి మార్పు వస్తే ప్రసన్న అదృష్టం.

## పెద్దల వెన్నుపోటుతో పేదల్లో ఐక్యతా చైతన్యం

సర్వేపల్లిలో రాజకీయ పరిస్థితి చాలా ఉద్రిక్తంగా తయారౌతూంది. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సి.వి. శేషారెడ్డి ఓటమికి ప్రతినబూని, పట్టుబట్టి

వర్గానికి చేసిన సేవ. ఈ ఐదేళ్లలో ఎమ్మెల్యేగా ఆదర్శ ప్రాయుడన్పించు కున్నాడాయన. ఒక్కొక్క గ్రామాన్ని ఎన్నేసి సార్లు చూసి వుంటాడో లెక్కలేదు; ఒక్కొ మనిషిని ఎన్నిసార్లు పలకరించి వుంటాడో లెక్కలేదు. ఈ సేవాభావం సి.వి. శేషారెడ్డి పట్ల ఓటర్లలో సానుభూతి కురిపిస్తున్నది. సర్పంచ్ స్థాయి నాయకులతో పాటు, హరిజన వాడలలో చిన్న చిన్న కార్యకర్తలు కూడా ఇది తమ ఎన్నికగా భావించి పని చేస్తున్నారు. కాంగ్రెస్ పట్ల ఆదరణ కల్గిన నియోజక వర్గంలో, అభ్యర్థి పట్ల సానుభూతి వున్న పరిస్థితులలో, గ్రామ నాయకులు స్వచ్ఛందంగా శ్రమించే వాతావరణంలో ఆయన గెలుపు నిర్ణయమై పోయిన నిజంగా భావించి వుండాలి. కాని, అంత ధైర్యంగా సివి శేషారెడ్డి గెలుపును ప్రకటించ లేకపోతున్నాము.

# అన్ని వర్గాలూ కలిసిపోవడమే అదృష్టంగా పరిణమించింది!

తక్కిన ఐదు - సర్వేపల్లి, అల్లూరు, కావలి, ఉదయగిరి, సూళ్లూరుపేటల విషయం ఇప్పుడు ఎటూ చెప్పలేము.

## నెల్లూరు చేజారనుండడం స్వయం కృతాపరాధమే!

నెల్లూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ గెలుపు సందేహంలో పడి, తెలుగుదేశం విజయం గ్యారంటీ అన్న అభిప్రాయం కల్గడం నిజంగా దురదృష్టకరం. నెల్లూరు ఎప్పుడూ కాంగ్రెస్‌కు కంచుకోట. వాడెంట్ల పుల్మామా అని కాంగ్రెస్ పేరు చెప్తే తెలుగు వాడన్న ప్రతివాడూ చిదరించుకొన్న 1985లో కూడా నెల్లూరులో కాంగ్రెస్‌కు 47 వేల ఓట్లు పోలైనాయి; 1989లో జెకె, కాంగ్రెస్ ఓట్లు రెండూ కల్పితే - దాదాపు 70

అయితే రమేష్ రెడ్డికి చాలినన్ని ఆర్థిక వనరులు లేవు; కార్యకర్తల బలం లేదు. ఐదేళ్లలో టౌన్‌లో పార్టీని వదిలేసి, స్వంత బ్రతుకు తెరువు పనులు చూసుకోవడం వల్ల, కార్యకర్తలు చెల్లా చెదరైనారు. తానొక్కడే అయి వుంటే, వీరిని సమీకరించు కోవడం విఫలమై వుండేవారు. అతని అదృష్టవశాత్తు గత రెండు రోజుల నుంచి ఆనం వర్గం ప్రత్యక్షంగా కాంగ్రెస్ వ్యతిరేక కార్యక్రమం చేపట్టింది. రాపూరులో తమను పిడిబాకులతో పొడవడం, కనీసం ప్రధాని పర్యటన తర్వాతైనా

కృతాపరాధం. జిల్లాలోని ఆరు స్థానాలల్లో తాము కాంగ్రెస్ అభ్యర్థుల

> **రాపూరులో ఆనం రామనారాయణ స్పీడుతో పరుగెత్తలేక ప్రచారందశలోనే అలిసిపోతున్నాడు ఎల్లసిరి!**

ఓటమికి కంకణం కట్టుకొని పని చేసేటప్పుడు, వారి దుష్ఫలం తమ

పనిచేసే పెద్ద వాళ్ల సంఖ్య పెరిగే కొద్దీ, పేదలలో ఒక విధమైన ఉద్రిక్తతా వాతావరణం అలము కొంటున్నది.

అట్లని ఓటి పలుకు పలకాల్సిన పరిస్థితి లేదు.

తెలుగుదేశం అధ్యక్ష శ్రీ కొరవ 5 పేజీలో



# గూడూరు నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి!



ప్రజాసమస్యలెరిగినవాడు
ప్రజలమేలు కోరేవాడు
నీతి, నిజాయితీకి ప్రతీక
విద్యాధికుడు,
అట్టడుగు వర్గాల ప్రతినిధి

# శ్రీ పత్రా ప్రకాశ రావు గారు

దేశ ఐక్యతకు - బడుగు వర్గాల
అభివృద్ధికి పాటు బడుతున్న



ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా
గూడూరు నియోజక వర్గానికి పోటీ చేయుచున్నాడు

వారికి అఖండ విజయాన్ని చేకూర్చండి

బడా బడా నాయకులు, సీటు రాకుంటే అసమ్మతి కుంపటి రాజేసే
వెన్నుపోటుదార్లకు బుద్ధి చెబుదాం!
కదలిరండి.కలసి కట్టుగా మన ఐక్యతను నిరూపిద్దాం

- ఎ. సుబ్రహ్మణ్యం

పోలింగ్ తేది : 1-12-1994.

# అభివృద్ధి ఆశరాచరికపు మోజును మరిపిస్తోంది!

సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి వర్తమాన రాజకీయ వారికి వుండ వలసిన లక్షణాలన్నీ మూర్తీభవించిన వ్యక్తి. తండ్రి నుంచి వచ్చిన మంకు పట్టుదల, మామ ద్వారా వచ్చిన మాట చాతుర్యం వున్నాయి. ఈ రెండింటితో,

3 పేజీ కొరవ

జారి పోతారనుకున్న తెలుగుదేశం నాయకులతో పాటు కాంగ్రెస్ అసమ్మతి జీవులను సైతం పడిసి పట్టుకున్నాడు. దానితో శేషారెడ్డికి గట్టి పోటీ ఇవ్వ గల్గుతున్నారు. మాగుంట సుబ్బరామ రెడ్డి, జా రెడ్డిల ప్రత్యక్ష సహాయంతో పటిష్టంగా తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించుక పోతున్నాడు. అందుకూరుపేట, తోటపల్లి గూడూరు మండలాలలో ఈ ఇద్దరు నాయకులు ప్రేరేపించి, తెలుగుదేశానికి పంపిన రైతు పెద్దలను లెక్క వేసి చూస్తే

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి విజయం నిర్ణయమై పోయినట్లే భావించాలి. జిల్లాలో కాంగ్రెస్ గెలుపును నమ్మకంగా చెప్పగల్గిన స్థానం ఇది. రాపూరు మొదటి నుంచి ఆనం వర్గానికి బలమైన స్థానం. పైగా ఇక్కడ పార్టీల కంటే గ్రూపులు, గ్రామ నాయకుల ప్రభావం ఎక్కువ. ప్రతి గ్రామం రెండుగా చీలి పోయి వుంటుంది. ఒకరటు చేస్తే ఇంకొకరిటు చేస్తారు. నాయకుణ్ని బట్టి గ్రామం అనుసరించి పోతూ వుంటుంది. అందువల్లే తెలుగుదేశం గాలి ప్రచండంగా తోలిన 1983, 1985లలో కూడా ఆ అభ్యర్థులు 5 వేల లోపు మెజారిటీతో గెల్చారు; 1989లో కాంగ్రెస్ ప్రభంజనం వీచినా నువ్వుల వెంకట రత్నం నాయుడు అంతే మెజారిటీతో నెగ్గారు. అదే నువ్వుల, ఆనం వరాలు కలసి పని చేయడంతో 1991 పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు 27

మోజు వున్నా, వాటిని ఓట్లుగా మల్చుకునే సామర్థ్యం లేకుండా పోయింది. పైగా నియోజక వర్గం

> జనార్దనరెడ్డిచేసి చూపించిన అభివృద్ధి, రాజ్యలక్ష్మి సేవాభావం వెంకటగిరి ఓటర్లనుమొగ మాటపెడ్తున్నాయి!

తనకు పూర్తిగా కొత్త. తెలిసిన పల్లెలు, తెలిసిన మనుషులతో రామనారాయణ ముందుకు దూసుకు వెళ్తుంటే, ఆ పరుగు అందుకోలేక ప్రచారంలోనే డీలాపడిపోయాడు ఎల్లసిరి.

మనుబోలు, నెల్లూరు రూరల్ ఫిర్కాలతో పాటు, రాపూరు టౌన్‌లో ఎల్లసిరికి అనుకూలంగా వుంది; పొదలకూరు, రాపూరు మండలాలు, నెల్లూరు టౌన్‌లలో రామనారాయణ రెడ్డి ముందున్నాడు. చాలా గ్రామాలలో ఆనం వారిది ఏకైక వర్గమై పోయింది. అన్ని గ్రామాలలో చెరి సగం ఓట్లు పడే నియోజక వర్గంలో కొన్ని గ్రామాలు ఒక పక్షమైనప్పుడు గెలుపును సందేహించ వలసిన అవసరం ఏముంది?

అంకయ్య గౌడ్ది వట్టి అగుడు; ఆయన స్వగ్రామం చుట్టు ప్రక్కల గౌడ్ కులస్తులలో తప్ప కనీసం పొదలకూరు టౌన్‌లో కూడా అంకయ్య ప్రస్తావన విన్పడడం లేదు. డిపాజిట్ దక్కించు కొంటే ఘనమే! ఆయనకు ఎన్ని ఎక్కువ ఓట్లు పోలైతే

రాజీవ్ గాంధీ అమేథీ వలె రాష్ట్రంలో వెంకటగిరి ప్రతిష్ట పెంచిన వారు శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి.

తెలుగుదేశానికి బలమైన స్థానమైన వెంకటగిరిలో తాను గెల్చినప్పటి నుంచి కాంగ్రెస్‌ను పదిలంగా పోషిస్తూ వచ్చారాయన. 1985 ఎన్నికలలో ఇక్కడ తెలుగుదేశం తరఫున రాజాల కుమారుడు సాయికృష్ణ యాచేంద్ర 29 వేల ఓట్ల తేడాతో గెల్చాడు. 89 లో జనార్దన రెడ్డి దాన్ని 19 వేల కాంగ్రెస్ మెజారిటీగా మార్చడమే కాదు, 1991 పార్లమెంట్ ఎన్నికల నాటికి 25 వేలకు పెంచారు. ఈ దృష్టి చూసినప్పుడు, అప్పుడు తెలుగుదేశం గాలిలో 12 వేల ఓట్లు అటు ఇటు జారిపోయినా సరే - కాంగ్రెస్ గెల్చి తీరాలి.

అయితే జారిపోయే ఓట్ల సంఖ్య అంతగా వుంటుంద లేదు. ఈ

కున్నట్లుగా వుంది. ఒక మోస్తరు మనుషులు ఆయనతో చనువుగా వ్యవహరించ లేక పోతున్నారు.

ఈ "పెద్దరికమే" ఒక విధంగా అనర్థతగా వుందని చెప్పవచ్చు. తమ ప్యాలస్‌కు పట్టిన బూజు దులుపు కోవడానికి ఓపిక లేని వారు; తమ సింహద్వారం ముందు రోడ్డు మీద మోకాటి లోతు గుంటలు, బురద వుంటే సరి చేసుకోవాలనే ఆలోచన లేని వారు రేపు ఎమ్మెల్యేగా గెలిస్తే గ్రామాలను పట్టించు కుంటారా అన్నది ప్రశ్న. రాజాకు ఓటేద్దామని తీర్మానించు కున్నవారికి కూడా ఆ ఆశ లేదు. ఏదైనా పని బడి ఎమ్మెల్యేను కలవాలంటే, రాజాల విషయంలో అసాధ్యమనీ ఓటర్లకు తెలుసు. సింహద్వారం దాటి లోపలకు రానివ్వరు వారు. ఈ రెండు కారణాలతో, తెలుగు దేశం పట్ల మోజు వున్న వారు కూడా జనార్దన రెడ్డినే

## చేతులెన్నికలిసినాపట్రా బండిలాగడంకష్టమే!

తెలుగుదేశం పట్ల వున్న ఆకర్షణను పరిగణిస్తే చంద్రమోహన రెడ్డి విజయం గ్యారంటీగా భావించాలి. కానీ ఆ పరిస్థితి లేదు. సన్న జనంతో మమేకం చెందిన శేషారెడ్డిని ఓడించడానికి ధనిక రైతాంగం ఏకమౌతున్నారన్న ప్రచారం, పేదలలో మరీ ముఖ్యంగా హరిజనులలో కాంగ్రెస్ పట్ల పట్టుదలను పెంచుతున్నది. విజయాన్ని ప్రభావితం చేసే పరిణామంగానే కాదు - సాదా జనంలోని రాజకీయ చైతన్యానికి సంకేతంగా భావించాలి దీన్ని.

వేల ఓట్ల మెజారిటీ వచ్చింది. ఆ రోజు రామనారాయణ రెడ్డి ఆఖరి నిముషంలో కాంగ్రెస్ చేరకుంటే పద్మశ్రీ గెల్చి వుండేది కాదు. రాపూరు నియోజక వర్గంలో గ్రూపుల ప్రాధాన్యతను అర్థం చేసుకోవడానికి ఈ లెక్కలు చాలు.

ఈ ఎన్నికలలో కూడా రామనారాయణ రెడ్డి అదృష్టం అదే. నువ్వుల వెంకట రత్నం నాయుడు గారి మరణంతో ఆయన వర్గం చెల్లా చెదురై పోయింది. నువ్వుల కుమారులు రాజకీయంగా తెరమరుగై

## గెల్చినా, ఓడినా పెంచలయ్యేహీ రో!

ఐదేళ్లలో జనార్దన రెడ్డి రాష్ట్రంలో మరే నియోజక వర్గమూ వూహించ లేనంత గొప్పగా వెంకటగిరిని అభివృద్ధి చేశాడు. ప్రతి గ్రామమూ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ అభివృద్ధి కార్యక్రమాల వల్ల లాభ పడింది. దాన్ని కళ్లారా చూస్తున్న ఓటర్లు జనార్దన రెడ్డిని కాదనలేక పోతున్నారు.

శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ గత మూడేళ్లుగా ఈ నియోజక వర్గంలో పడిన శ్రమ అంతింతా కాదు. తానే ఎమ్మెల్యే అయినట్లు తిరిగారామె. ఏ గ్రామం వెళ్లినా పది మందికి తక్కువ

ఆదరిస్తున్నారు.

వెంకటగిరి టౌన్‌లో రాజా వెనుక బడిపోయి, జనార్దన రెడ్డి ముందు వరుసలో నిలవడం దీనికి ప్రత్యక్ష నిదర్శనం. టౌన్‌లో ఎవ్వర్ని కదిలించినా కాంగ్రెస్ పేరే చెప్తున్నారు. బాలాయపల్లి మండలంలోనూ కాంగ్రెసే అధికంగా వుంది. వెంకటయ్య చౌదరి మొగమాటానికి దేశం అన్నా, తాము లోపల వేసేది కాంగ్రెస్‌కేనని ఆ గ్రామస్తులు చెప్పారు. డక్కిలి మండలంలో మాత్రం రాజా పేరు విన్పడుతూంది. అయితే అక్కడా చెరి

## ప్రతిపక్షంఓట్లచీలికేడాక్టర్‌గారిపదవికిరక్ష!

ముత్తుకూరు మండల గ్రామాలలో సి.వి. శేషారెడ్డి ఆధిక్యతలో వున్నారు. ఈదూరు రామకృష్ణా రెడ్డి వ్యతిరేక ప్రభావం పరిమితమే! ఎప్పుడూ సివికి వ్యతిరేకులుగా ఉండే ఈదగాలి వేమారెడ్డి శ్యామసుందర రెడ్డి, రాజగోపాల రెడ్డిలు ఈసారి గట్టిగా అనుకూలం చేస్తుండడంతో వెంకటాచలం మండలంలో వూపు వస్తున్నది. ఈ రెండు మండలాలలో ఆకె ప్రభావం లేదు. అందుకూరు పేట, తోటపల్లి గూడూరు మండలాలలో సన్నజనం నిజంగానే పెద్దల వ్యతిరేకానికి ప్రతీకారం చేసి, పార్టీల కతీతంగా బలపరిస్తే సి.వి. శేషారెడ్డి కొద్ది మెజారిటీతోనైనా గెలుస్తారు. వారు తెలుగుదేశం గాలిలో, వచ్చేడి బియ్యం మోజులో తమకు జరుగనున్న ఈ ప్రమాదాన్ని విస్మరిస్తే చెప్పలేము.

### పాపకన్ను సహకారమే నమ్మకాన్ని పెంచింది!

[illegible]

పోతే, అంకయ్య గౌడ్ స్వంత కుంపటి వెల్గించు కున్నారు. తక్కిన వర్గానికి నాయకత్వం వహిస్తుండిన వేపినాటి పాపకన్ను సోదరులు తెలుగుదేశం మీద కసితో ఆనంను బలపరుస్తున్నారు.

ఇంకొక ప్రక్క తెలుగుదేశం అభ్యర్థి ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డికి ఏ ఒక్క వర్గం మద్దతూ లభించలేదు. మాగుంట సుబ్బరామ రెడ్డి గారు ప్రత్యక్షంగానే ఎల్లసిరిని బలపరుస్తున్నా, ధన రూపంలో సాయం తప్ప, జనం రూపంలో సహకరించడానికి ఆయనకు రాపూరు ఎల్లలు తెలియవు. అంకయ్య గౌడ్ ఆయన మనిషి. అయితే, టిక్కెట్ ఇప్పిస్తానని ఢిల్లీలో కూర్చోబెట్టి చివరకు ఆశక్తత వ్యక్తం చేయడంతో అంకయ్య గౌడ్ అలిగి స్వతంత్ర అభ్యర్థిగా నిలబడ్డారు. ఇది ఎల్లసిరిని మరీ కృంగ దీసింది. ఆనం వ్యతిరేక వర్గం చీలి పోవడంతో పాటు, గ్రామాలలో కార్యకర్తలు సైతం దొరకని దయనీయ స్థితిలో పడిపోయాడాయన.

ఎల్లసిరికి అన్ని తగ్గిపోతాయి.

### చేసిన అభివృద్ధే జనార్దన రెడ్డి ధైర్యం!

కాంగ్రెస్ విజయావకాశాలు

> ప్రతిపక్షంఓట్లను దేశం, బిజెపిలు చెరిసగంపంచుకొని ఆత్మకూరులో కాంగ్రెస్ గెలుపును ఖాయంచేస్తాయి!

స్పష్టంగా వ్యక్తమౌతున్న మరొక నియోజక వర్గం వెంకటగిరి. దేశంలో

[illegible]

కాకుండా పేరు పెట్టి పిల్చే స్వంత పరిచయాలున్నాయి. ఎన్ని వేల అర్జీలను ఆమె స్వీకరించిందో, అధికారులను వసపెట్టి మరీ పనులు చేయించిందో చెప్పలేము. జనార్దన రెడ్డి చేసిన అభివృద్ధి, రాజ్యలక్ష్మి గారి సేవాభావం కలగలిసి గ్రామాలలో ఓటర్లు మొగమాటానికి గురౌతున్నారు.

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ వివిఆర్‌కె యాచేంద్ర మాత్రం జనార్దన రెడ్డికి గట్టి పోటీ ఇస్తున్నారు. ఎప్పుడూ ప్రత్యక్ష రాజకీయాలకు రాని ఆయన మొదటి సారిగా ఓట్లడగడంతో గతించిన కాలపు రాజరికం పట్ల భయభక్తులు కల్గిన వారు కాదనలేక పోతున్నారు. తెలుగుదేశం పట్ల సాధారణంగా కన్పించే మార్పు తన వ్యక్తిగత ఆకర్షణకు తోడు కావడంతో రాజా చాలా హుషారుగా కన్పిస్తున్నాడు.

కాని ఆయన దగ్గర ఎన్నికల యంత్రాంగం లేదు. దశాబ్దాల తరబడి జనంతో సంబంధాలు లేక పోవడం

సగం వస్తాయి.

మేనకూరు రోడ్డులో కాంగ్రెస్‌దే పై చేయి. 83, 85, 89 ఎన్నికలు మూడింటిలోనూ తెలుగుదేశానికి ఓటేసిన ఒక గిరిజన మహిళ తొలిసారిగా తాను హస్తానికి వేయబోతున్నట్లు చెప్పిందిక్కడ. పక్కా ఇళ్లు కట్టించి నందుకు కృతజ్ఞతగా ఆమె ఆ నిర్ణయం తీసుకున్నదట. ఒక్క ఓజిలి మండలంలోనే తెలుగుదేశం జోరుగా వుంది. నల్లపరెడ్లకు బలమైన స్థానం కావడం దీనికి కారణం కావచ్చు. మండలాల వారీగా లెక్కల బేరీజు వేస్తే, మెజారిటీ తగ్గినా గెలుపు జనార్దన రెడ్డిదేనని నికరంగా చెప్పవచ్చు. పోలింగ్ లోపల మారే పరిస్థితులేవీ లేవు.

వేమారెడ్డి రామచంద్రా రెడ్డి గారి స్వతంత్ర అభ్యర్థిత్వం అసలు ఓటర్ల దృష్టిలోనే పడలేదు. డిపాజిట్ రాకపోవడమే కాదు, రెండు వేలు మించని ఓట్లతో అవమాన కరంగా

## బంగారు భవిష్యత్తా? బూడిద రాసులా?

## కుటుంబపాలనా? ప్రజాపాలనా?

## ఏది కావాలో రాపూరు ప్రజలు యోచించండి

## పొరపాటు చేశారో- ఐదేళ్లు మన చేతిలో లేవు



యువకుడు, ఋజువర్తనుడు
వంగి, వంగి సలామ్ చేయలేదు
సారాయి వ్యాపారమూ లేదు-
అంకమ్మ శివాలు లేవు
హత్యా నేరాలు లేవు
మన రామ్‌నారాయణకు

కాంగ్రెస్‌కే ఓటివ్వడం మనల్ని మనమే కాపాడుకోవడం!
రాష్ట్రం శ్రేయస్సుకు అదే శరణ్యం
రాపూరు నియోజక వర్గ ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి

# ఆనం రామ్‌నారాయణ్ రెడ్డి గారికి

# హస్తం



గుర్తు పైమీ ఓటు ముద్ర వేసి
అఖండ విజయాన్ని చేకూర్చండి

పోలింగ్ తేది: 1-12-1994 - వేమారెడ్డి రాజగోపాల్‌రెడ్డి.

# ఉదయగిరి నిర్వహించడానికే భయమేస్తోంది!

మిగులు తారాయన. ఏమి ప్రారబ్ధం చెప్పండి?

బిఎస్‌పి అల్లం ఈశ్వరయ్య ఐదారు వేల ఓట్లు పోగు చేసుకునేట్లున్నారు. చింతా మోహన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాన్షీరాంను పంపాడిక్కడకు. కాని, ప్రయోజనం లేదు - డిపాజిట్ రాదు.

5 పేజీ కొరవ

## పట్రా గెలవాలంటే అద్భుతం జరగాల్సిందే!

గూడూరు నియోజక వర్గంలో తెలుగుదేశం గెలుపు సునాయాసంగా వుంటుందని భావించాలి. అభ్యర్థి శ్రీ బల్లి దుర్గా ప్రసాద రావు ఇప్పుడే ఎమ్మెల్యే అయిపోయిన సంతోషంలో వున్నారు. ఆయన నమ్మకానికి ఆధారం వుంది. అసలే తెలుగుదేశం గాలి, ఆ పైన నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి మనః పూర్వక కృషి. ఇది చాలక వేమారెడ్డి రామచంద్రా రెడ్డి స్వతంత్ర అభ్యర్థిని నిలబెట్టి కాంగ్రెస్ ఓట్లను కొద్దో గొప్పో చీల్చుక పోతున్నాడు. ఇంకేమి సందేహం వుంటుంది తన గెలుపుకి?

అయితే పట్రాను గెల్పించడానికి జనార్ధన రెడ్డి చివరి కంటా పోరాడు తున్నారు. ఏ అవకాశాన్నీ వదలి పెట్టడం లేదు. నిజాయితీ పరుడు, నీతి వంతుడు, అమాయకుడు అయిన పట్రా ప్రకాశ రావు మీద వేమారెడ్డి రామచంద్రా రెడ్డి తన ప్రభావం ప్రదర్శించడం సామాన్య ఓటరులో సానుభూతి కల్గించింది. దీనివల్ల కాంగ్రెస్‌కు అదనంగా ఓట్లు వస్తున్నాయి. టౌన్‌లో ఈ మార్పు బాగా వుంది. వేమారెడ్డి తోటి వెళ్లి పోగలదనుకున్న వరగలి

సామ్రాజ్యంలో చీలిక వచ్చింది. శ్రీ వేమారెడ్డి వెంకట కృష్ణారెడ్డి, శ్రీ వై. జానకి రామ రెడ్డి తమ గ్రామంతో పాటుగా, చిల్లకూరు మండలం మొత్తం కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు సృష్టించారు. ఇంకొక ప్రక్క స్వర్గీయ నల్లపరెడ్డి గోపాలరెడ్డి కుమారుడు జగన్మోహన రెడ్డి తన పెద్ద తండ్రితో విబేధించి, జనార్దన రెడ్డితో స్నేహం కలిపి, కోట చిట్టమూరు మండలాలలో కాంగ్రెస్‌కు గట్టిగా పని చేస్తున్నారు. ఇవన్నీ కలసి పట్రా ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అయితే ఎంత అనుకూలతలు కలిసినా, అననుకూలతలను అధిగమించ గలవా? ఏదైనా అద్భుతం జరిగితే తప్ప అది సాధ్యమౌతుందని భావించలేము.

అయితే ఓటమి మాత్రం వేమారెడ్డి రామచంద్రా రెడ్డి గారు వూహించినంత తేడాతో వుండదు. గూడూరు టౌన్, వాకాడు పల్లెలు, చిల్లకూరు మండలంలో వచ్చే ఓట్లు కాంగ్రెస్ పరువు, ప్రతిష్ట పెంచేవిగానే వుంటాయి.

స్వతంత్ర అభ్యర్థి శ్రీ పి. రామచంద్రయ్య పేరుకే పోటీ. పెద్దగా ఓట్లు వచ్చే సూచనలు కన్పించడం లేదు.

## పెంచలయ్య గెల్చినా, ఓడినా హీరో క్రిందే లెక్క!

ఆర్ధ మంత్రి శ్రీ పసల పెంచలయ్య సూళ్లూరు పేటలో హోరాహోరీగా పోరాడు తున్నారు. విజయమో, వీరస్వర్గమో వన్నట్లుగా సమరం సాగిస్తున్నారు. జనార్దన రెడ్డి గారికి వలె పెంచలయ్యకు కూడా తాను చేసిన అభివృద్ధి పనులే తనను గెల్పిస్తాయన్న నమ్మకం ఉంది. 10 వేలకు తగ్గని మెజారిటీతో గెలుస్తానని ధైర్యంగా చెప్తున్నారు పెంచలయ్య.

సూళ్లూరుపేట మొదటి నుంచి తెలుగు దేశానికి బలమైన స్థావరం. అధిక సంఖ్యలో వున్న మత్స్యకారులు ఎప్పుడూ ఆ ఆకర్షణకు లోనౌతుంటారు. 83 లో దేశానికి 18 వేల మెజారిటీ వస్తే 85 నాటికి అది 26 వేలకు పెరిగింది. 1989 లో బ్రహ్మాండమైన కాంగ్రెస్ గాలి వీచినా, ఆనాటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మనఃస్ఫూర్తిగా పని చేసినా పెంచలయ్య గెల్చింది కేవలం 1780 ఓట్లు తేడాతో!

ఈ కోణం నుంచి పరిశీలిస్తే ఇప్పుడున్న తెలుగుదేశం గాలి హోరులో కాంగ్రెస్ గెలుస్తుందని చెప్పడం దుస్సాహసం అవుతుంది. కాని, ఈ ఐదేళ్లలో పెంచలయ్య సూళ్లూరు పేటలో కాంగ్రెస్‌ను స్థిర పరచడానికి చాలా శ్రమ పడ్డారు.

రాగలరా? అయితే గెలుపు, ఓటములు ఎటు పోయినా, పెంచలయ్య పోరాటం తీరు అద్భుతమైనది. ఎవరి అండా లేకుండా, ఎటువంటి వనరులూ లేకున్నా వెనక్కు తగ్గడం లేదు. అందువల్లే గెల్చినా, ఓడినా ఆయన హీరో క్రింద పరిగణనౌతారు.

> రాయలసీమ
> బాంబుల విష
> సంస్కృతిని దిగుమతి
> చేస్తున్నారా?
> కాంగ్రెస్‌తో
> కాంగ్రెసే
> కుస్తీపడుతుంటే
> దేశం విజయరామ
> రెడ్డి హాయిగాచూస్తూ
> వినోదిస్తున్నాడు!

ఎఐఎడిఎంకె అభ్యర్థి శ్రీ రత్నం పెంచలయ్యకు ఒక ఆశ. సాంప్రదాయంగా తెలుగుదేశం ఓటర్లయిన మత్స్యకారులను రత్నం ఆకర్షిస్తున్నాడు. అతను పది వేల ఓట్లు గనుక పోల్ చేయించుకో గల్గితే పెంచలయ్య అదృష్ట వంతుడి క్రిందే లెక్క. సూళ్లూరుపేట కాంగ్రెస్ నాయకుడు శ్రీ బద్దెపూడి వేణుగోపాల రెడ్డి ఒక్కడు మాత్రం పెంచలయ్యకు అండగా మిగిలాడి ఆపద సమయంలో

గాలి తోలిత డాక్టర్ గారు 14 వేల తేడాతో ఓడారు. 85 లో మళ్లీ 850 ఓట్ల మెజారిటీతో నెగ్గారు. 1989 లో తెలుగుదేశం వ్యతిరేక ప్రభంజనం వీచినప్పుడు, రాజకీయాలకు కొత్త అయిన బిజెపి అంజనేయ రెడ్డి చేతిలో దాదాపు ఓటమి చవి చూచి, సాంకేతిక కారణాలతో 300 ఓట్ల తేడాతో గెల్చానన్పించు కున్నారు.

ఏ రకంగా చూసినా, ఆత్మకూరు కాంగ్రెస్‌కు సేఫ్ కాదు. కాని ఈ ఎన్నికలలో కూడా అక్కడ కాంగ్రెస్ గెల్చే అవకాశా ముందనడం ఆలోచించే చెప్తున్న అభిప్రాయం.

పాత అలవాటు మాని డాక్టర్ గారు ఈ సారి నియోజక వర్గం అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపారు. గ్రామాలలో అది ఆయనకు మంచి పేరు తెచ్చి పెట్టింది. ఆఖరి నిముషంలో తొందరపడి, జనార్ధన రెడ్డి మాట చెల్లుబాటు కాదనే భయంతో టిక్కెట్ కోసం మాగుంట సుబ్బరామ రెడ్డికి ఒక మాట చెప్పాడన్న ఆగ్రహం ఆనం సంజీవ రెడ్డికి కల్గించడం డాక్టర్ చేసిన పొరపాటు. ఇంగువ కట్టిన గుడ్డకు వాసన మాదిరి ఆత్మకూరులో ఆనం వారికి ఇంకా కొన్ని గ్రామాలు వున్నాయి. అభ్యర్థుల గెలుపు ఓటములను తారు మారు చేయగల శక్తి వుంది. అయితే డిసిసి అధ్యక్షుడుగా సంజీవ రెడ్డి అది మనసులో పెట్టుకోడనే భావించాలి. ఎంతైనా ఐరవయ్యేళ్ల అనుచరుడు

వాడనే కక్షతో కమ్మ కులస్తుల ... ఇంకొక వైపు లక్ష్మయ్య నాయు... కృంగదీస్తున్నాయి. పార్టీ ... పావకన్ను పోదరులను నట్టేట ము... టిక్కెట్ తెచ్చుకున్నా - వ్రతం చె... తప్ప ఫలితం దక్కేట్లు కన్ప... లేదు.

బిజెపి అభ్యర్థి శ్రీ దువ్వ... రాధాకృష్ణా రెడ్డి పంటి బిగ... పోరుతున్నారు డాక్టర్ ఆగ్రహంతో ఆఖరి నిముషంలో ... వారు ఒక చేయి అందిస్తే ... పడక పోతానా అన్నది రాధయ్య ... బంధుత్వం వుంది కదా! కానీ స... రెడ్డి అటువంటి పొరపాటు చేయడనే భావించాలి.

## ఉదయగిరిలో వూహ... చేయాలన్నా భయమే...

జిల్లా అంతా ఎన్నికలు ప్రశాంతంగా, సబ్బిడి లేకుండా పోతున్నాయో ఉదయగిరిలో ఉద్రిక్తంగా తయారౌ తు... పరిస్థితులు. ఇక్కడ పోటీ కాం... తెలుగు దేశానికి మధ్య కాంగ్రెస్‌తో కాంగ్రెస్‌కే!! అభ్య... మాదాల జానకి రామ్‌ను ఓడిం... మాజీ ఎమ్మెల్యే శ్రీ ... రాజమోహన రెడ్డి సర్వశక్తుల... ప్రయత్నిస్తున్నారు. ... వచ్చి, నాకు ... ఇస్తే వద్దనడానికి ... మైనా చేదా వినోదం ... స్తూ ఫలితం ఎదురు చూస్తున్నారు శ్రీ విజ... రామిరెడ్డి.

ఎవరు గెలుస్తారు, ఓడుతారు అన్న వూహలు పెట్టండి. అసలు కడ వరకు ప్రశాంతంగా జరుగుతుందా సందేహం కల్గుతూంది పరిస్థితి నెల్లూరు జిల్లా రాజకీ... రాయలసీమ విషం చి... బడుతుందా అన్న ... కల్గుతూంది రోజు... పెరుగుతున్న ఉద్రిక్తత చూస్తే గ్రామాన్నీ కులం పేరుతో చీల్చి పారేశారు. ప్రతి ఓ... ప్రలోభాలతో ముంచెత్తు ... కడప నుంచి పెద్ద ఎత్తున బా... వాటిని ప్రయోగించే కిరాతకులు దిగిపోయి వున్నారన్న వ... ఆందోళన కల్గిస్తున్నాయి. ఈ ... ఇట్నే కొనసాగితే రక్తం చిం... తప్పదన్న పట్టుదలలు గొల్పుతున్నాయి. చాలా విచా... వుంది పరిస్థితి.

ఉదయగిరి సాంప్రదా... ప్రతిపక్షంలో వున్న వారిని నియోజక వర్గం. ఆర్థికంగా వెన... తనం వుంది కాని, రాజ... చైతన్య భరితమైన ప్రాంతం 1985, 1989లలో కాంగ్రెసే గెల్చింది. మెజారిటీ మంచిదే. 1991 ... ఎన్నికలు వచ్చేసరికి రాజమోహ... కాంగ్రెస్ విరోధం ప్రారం... దాని ఫలితమో, మరే ... తెలియదు కాని ఆ...

కొరవ 9కి

# యానాదిరెడ్డిగారు ఏమి పథకం రచిస్తున్నారో తెలియడంలేదు!

కాలికి బలపం కట్టుకొని తిరిగాడు. కోట్లాది నిధులు తరలించుక వచ్చి పల్లెల్లో పేదల అభిమానం చూరగొన్నారు. 1991 పార్లమెంట్ ఎన్నికలలోనే దాని ఫలితం కన్పించింది. అప్పుడు కాంగ్రెస్‌కు వచ్చిన మెజారిటీ - 11 వేలు. 17 వందల ఓట్ల నుంచి 11 వేలకు మెజారిటీ పెంచడం చిన్న సాధ్యం కాదు.

ఆ కృషి అదే తీరులో ప్రతిఫలిస్తే పెంచలయ్య గెలవాలి. కాని తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ పరసా రత్నంను గెల్పించడం తమ జీవన్మరణ సమస్యగా పోరాడు తున్నారు వేనాటి సోదరులు. వారు చాలా తెలివైన వారు. అధికారంలో వున్నన్ని రోజులూ పెంచలయ్య ప్రక్కనే వుండి, మరొకరు ఎదగ కుండా జాగ్రత్తపడి, అవసరం తీరాక ఎదురు తిరిగి, తమ స్వంత ప్రతిష్ట కోసం ప్రాకులాడు తున్నారు. వారికి డబ్బుకు లోటు లేదు. ప్రతి గ్రామంలో అనుచర వర్గం వుంది. దేశం గాలి ఎటూ వుండనే వుంది. అందువల్ల విజయం పట్ల విశ్వాసంతో వున్నారు.

ఇంకొక ప్రక్క పెంచలయ్యకు అంతః శత్రువులు జాస్తి. మాగుంట సుబ్బరామ రెడ్డి కూడా ఒక చూపు చూస్తున్నాడు. అన్ని ప్రతికూల శక్తులతో పోరాడి చివరకు నెగ్గుత

అందుకాయన్ను అభినందించాలి.

## ప్రతిపక్షం ఓట్లు చీలి డాక్టర్‌ను గెల్పిస్తున్నాయి

ఆత్మకూరు ఎప్పుడూ కాంగ్రెస్‌కు అనుకూలం కాదు; కానీ

> కావలిలో కలికి
> యానాదిరెడ్డిగారు
> ఇరకాటంలో
> పడినట్లు అర్థ
> మౌతూనేవున్నా,
> చివరి నిముషంలో
> ఏదో ఒక ఎత్తుతో
> గట్టెక్కుతాడని
> కాంగ్రెస్ వాదుల ఆశ;
> కొండపనాయుడు పోటీ
> తనకే నష్టమైంది!

83 లో తప్ప కాంగ్రెస్‌కు ఓటమి లేదు. అదే ఆత్మకూరు తమాషా. 1978లో ఇందిరమ్మ సుడిగాలికి కొమ్ములు తిరిగిన యోధులు సైతం గడ్డి పరక వలె కొట్టుక పోయిన దశలో డాక్టర్ బి. సుందర రామిరెడ్డి గారు గెల్చింది కేవలం మూడు వేల ఓట్ల తేడాతో! అదే 1983 లో ఎన్టీఆర్

కదా? సంజీవ రెడ్డి గారు మరమరికలు లేకుండా సహాయం చేస్తే కాంగ్రెస్ ఓట్లు పెరుగుతాయే తప్ప తగ్గవు. అది జరిగితేనే డాక్టర్‌కు విజయం.

ఓట్ల పరంగా చూస్తే 1985 కి (45 వేలు), 1989 కి (48 వేలు) ప్రతిపక్షం ఓట్లలో పెద్దగా పెరుగుదల లేదు. 1991 పార్లమెంట్ ఎన్నికలలో కూడా బిజెపి, తెలుగుదేశంలు కలిసి 43 వేల ఓట్లు మాత్రమే తెచ్చుకున్నాయి. కాంగ్రెస్ ఓట్లు 45 వేలకు ఎప్పుడూ తగ్గలేదు. ఈ లెక్కతో ఇప్పుడు బిజెపి, తెలుగుదేశం పార్టీలు తమ ఓట్లను చెరి సగం పంచు కొంటే, డాక్టర్ గారికి తన ఓట్లు పది వేలు తగ్గినా విజయం ఖాయం. పార్లమెంట్ ఎన్నికల్లో దేశం (22,600) బిజెపి (20,400) ఓట్లు రెండూ కల్పితే కాంగ్రెస్ (40, 400) కు వచ్చిన ఓట్లు చాలా తక్కువ. కానీ చీలిక వల్ల కాంగ్రెస్‌కు 18 వేల మెజారిటీ వచ్చింది. ఇప్పుడూ అదే జరుగుతూంది. సందేహం లేదు.

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఎంత ప్రయత్నించినా ఎదురీత తప్ప. ప్రవాహంలో మునగ కుండా తేలడానికి చిన్న గడ్డి మొక్క కూడా దొరకడం లేదు. తెలుగుదేశం అసమ్మతి ఒక వైపు. వెంకయ్య నాయుడును ఓడించిన

# ఉదయగిరి నియోజకవర్గ ఓటర్లకు మనవి!



ఎంతకాలం ఈ పట్టపగటి మోసం? టిక్కెట్టు రాకపోతే మాత్రం పూటకొక పార్టీకి చేయూత నిచ్చే మోసగాళ్లను తరిమి తరిమి ఓడిద్దాం! పదవున్నా. లేకున్నా, ఒకే పార్టీనే నమ్ముకున్న అభ్యర్థిని గెలిపిద్దాం !

అయిదేళ్ళు ఒక నియోజక వర్గ అభివృద్ధికి అతి తక్కువ కాలం!
కాని గత ఐదేళ్ళలో మన నియోజకవర్గం ఎంతో అభివృద్ధిని సాధించింది.



అందుకు కారణమైన

## మాదాల జానకిరామ్‌కు



## హస్తం

గుర్తుపై మన ఓటు ముద్రవేసి
అత్యధిక మెజారిటీని సాధిద్దాం.

నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెన్నుపోట్లకు తావివ్వక,
వైషమ్యాలు ప్రక్కనపెట్టి పార్టీక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని

హృదయపూర్వకంగా పనిచేయండి. కాంగ్రెస్‌కు అఖండ విజయం చేకూర్చండి.

పోలింగ్ తేది : **1-12-1994**

- . యం. వి. నారాయణరెడ్డి.

# నెల్లూరు నలుచెరగుల్లో

విహార్మకుడు

## ప్రధాని సభ సక్సెస్- కాని స్పందన లేదు!

26 తేది నెల్లూరులో జరిగిన ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు గారి ఎన్నికల ప్రచార సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఊహించని రీతిలో ఎసి స్టేడియం పట్టని సంఖ్యలో వచ్చారు జనం. అందులోనూ అందరూ స్వచ్ఛందంగా వచ్చిన వారే. ఒక్క వాహనం ఏర్పాటు చేయలేదు. ఒక్క మనిషిని తీసుకొని రాలేదు. టౌన్‌లో నుంచే కాకుండా పల్లెల నుంచీ జనం తమంతట తాముగా వచ్చారు.

సభను శ్రీ ఎన్. జనార్దన రెడ్డి స్వాగతించారు; ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి, పిసిసి అధ్యక్షుడు శ్రీ కమాలుద్దీన్ మాట్లాడారు. వారు కాక వేదిక పైకి ఒక్క డిసిసి అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవ రెడ్డిని తప్ప మరెవ్వరినీ అనుమతించలేదు. ప్రధాని శ్రీ పి.వి. దాదాపు గంట పదిహేను నిముషాలు అనర్గళంగా మాట్లాడారు. అది రాజకీయ ప్రసంగం వలె కాక, స్వామీజీల ఉపదేశం వలె వుండింది.

వివరాలు 2 తేది వెలువడే మామూలు సంచికలో ముచ్చటించు కుందాం!

### పెళ్లకూరు బ్రేక్ ఫాస్ట్

ఇఫ్కో ఛైర్మన్ శ్రీ పెళ్లకూరు రామచంద్రా రెడ్డి పట్ల తనకున్న స్నేహ, గౌరవ భావాలను వ్యక్తం చేస్తూ ప్రధాని శ్రీ పి.వి. 27 తేది ఉదయం ఆయన ఇంటికి వెళ్లి ఉపాహారం స్వీకరించారు. స్టోన్‌హౌస్ పేట ఇరుకు సందులలో సెక్యూరిటీ ఇబ్బంది ఇవి చెప్పినా ప్రధాని విన్పించు కోలేదు. వారి ఆత్మీయత అటువంటిది. పెళ్లకూరు అదృష్ట వంతుడు.

### పివి జాతకం చూస్తే కాంగ్రెసే గెలవాలి...

అంటున్నారు జ్యోతిష్యుడు శ్రీ వాసుదేవరావు. పివి జాతక చక్రంతో సహా వేసి పెద్ద వివరణే పంపారాయన. స్థలాభావం వల్ల ప్రచురణ వీలు కావడం లేదు. ఆయన జాతకం ప్రకారం వృశ్చిక గురువు, షష్ఠ కుజుని ప్రభావం బాగా వుంది కాబట్టి, రాచరికం సిద్ధిస్తుందే తప్ప అవయోగం జరగదని; రాష్ట్రంలో కొంత మెజారిటీ తగ్గినా కాంగ్రెసే గెల్చి ప్రభుత్వం స్థాపిస్తుందని వాను జోస్యం.

అది ఫలించాలే కాని, నేటిని చ్మారతో నింపేయరూ కాంగ్రెస్ జనం.

### నెల్లూరు ర్యాలీలు

నెల్లూరులో ఈ రోజు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు రెండూ ర్యాలీలు నిర్వహించాయి. రెండూ జన సమ్మర్థంగానే కన్పించాయి. అయితే రమేష్ రెడ్డి ర్యాలీలో వాెప సంఖ్యలో మహిళలు కన్పించడం ప్రత్యేక ఆకర్షణ.

### 2 తేది సంచిక వెలువడుతుంది

ఇది ఎన్నికల సప్లిమెంట్ మాత్రమే. 2 తేది శుక్రవారం మామూలుగా జమీన్‌రైతు సంచిక - పోలింగ్ తదనంతరం విశ్లేషణతో వెలువడుతుంది. పాఠకులు గమనించ గోరుతాము.

# ఆశ్చర్యకరంగా విష్ణు చిక్కుల్లో పడిపోయాడు

ఎన్‌టిఆర్ వచ్చి గెల్చి తీరాలని పట్టు బట్టినా ఎటి కెదురీది పదివేల ఓట్ల మెజారిటీతో గెల్చి చరిత్ర సృష్టించాడు యానాదిరెడ్డి. అప్పుడు అవమానం తట్టుకోవడం ఎన్‌టిఆర్‌కు అలివి కాలేదు. 1989 ఎన్నికల్లోనూ మెజారిటీ ఏ మాత్రం తగ్గలేదు. 1991 పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు 10 వేల మెజారిటీ తెప్పించాడు.

ఆరోగ్యం సహకరించి వుంటే ఇప్పుడు తొడతట్టి, బస్తీ మే సవాల్ అని హుంకరించి మరీ గెల్చుకొని వచ్చి వుండే వారు యానాది రెడ్డి గారు. అనారోగ్యం ఆయన స్పీడ్‌కు బ్రేక్ వేస్తున్నది. ఇంకొక ప్రక్క కాకె రెడ్డి, కలిగిరి రామిరెడ్డి వంటి వారు కాంగ్రెస్ విద్రోహానికి పాల్పడు తున్నారు. ప్రభాకర నాయుడు చేరిక ద్వారా ఆ లోటు పూరించుకున్నా, స్వతంత్ర అభ్యర్థి శ్రీ కొండప నాయుడు క్రమ క్రమంగా బలపడడం భయపెడుతున్నది. ఆయన దీన్ని తన చిట్ట చివరి రాజకీయ పోరాటంగా భావించి, కుటుంబ స్త్రీలను ప్రచారంలోకి దించారు. ఇటు టౌన్‌లో, అటు పల్లెల్లో కూడా కొండప నాయుడు జనంలోకి చొచ్చుకొని పోతున్నాడు.

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ ఒంటేరు వేణుగోపాల రెడ్డి డబ్బుతో కార్యకర్తలను కొని, ప్రచారం పరుగులు పెట్టిస్తున్నాడు. ఖర్చు విచ్చలవిడిగా వుంది. తెలుగుదేశం గాలిని ఓట్లగా మల్చుకోవడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు వేణు.

దీని ఫలితంగా పోటీ ఇద్దరి మధ్య నుంచి, ముగ్గురి మధ్యకు మారింది. ముగ్గురూ సమానంగా కన్పిస్తున్నారు. ఆఖరి నిముషంలో ఏదో ఒక పాచిక విసిరి, గట్టెక్కిస్తాడని యానాది రెడ్డి పైనే ఆశ పెట్టుకొని వున్నారు కాంగ్రెస్ వాదులు. ఆయనంతటి చతురుడు కూడా!

### అల్లూరులో విష్ణును ఇబ్బంది పెడ్తున్నాడు వెంకయ్య

అల్లూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ గెలుపు సునాయాసమని మొదటి నుంచి అందరూ భావిస్తూ వచ్చారు. అభ్యర్థి శ్రీ కాటంరెడ్డి విష్ణువర్ధన రెడ్డి ఆ ధైర్యంతోనే వుండినాడు. అందుకె కారణం ఇక్కడ తెలుగుదేశం మిత్ర పక్షం తరఫున సిపిఎం పోటీలో వుండడం. ఏ తెలుగు నాయకుడికి అది ఇష్టం లేదు. 1989 ఎన్నికలలోనూ ఈ అయిష్టతతోనే విష్ణును 19వేల మెజారిటీతో గెల్పించారు. సిపిఎం నాయకుడు జక్కా వెంకయ్య గెలిస్తే గ్రామాల్లో అశాంతి రేకెత్తుతుందనే భయం ఒకటి రైతాంగంలో వుంది. అందువల్ల ఇష్టం వున్నా, లేకున్నా కాంగ్రెస్ విష్ణుకే ఓట్లేయక తప్పదని మొదటి అంచనాలు సూచించాయి.

కాని, రోజులు గడిచే కొద్దీ ఆ అభిప్రాయాలు పటాపంచ లౌతున్నాయి. జక్కా వెంకయ్య నిశ్శబ్దంగా, పాద యాత్రలలో గ్రామ గ్రామం తిరిగి తెలుగు దేశం కార్యకర్తలనే కాకుండా, ఓటర్లను కూడా ఆకట్టు కొన్నాడు. 1989 ఎన్నికల సమయంలో ప్రచారానికి వెళ్తే, గ్రామాల్లో సన్న జనం కూడా ఆయన్ను చూసి ముఖం ప్రక్కకు

> అతి సులువుగా గెల్చిపోతాడన్న అల్లూరు విష్ణును మెల్ల మెల్లగా చక్రబంధంలో ఇరికించేశాడు జక్కా వెంకయ్య

త్రిప్పుకునే వారు; ఇప్పుడు అదే జనం ఎదురొచ్చి స్వాగతిస్తున్నారు. అన్నిటి కంటే ముఖ్యంగా మత్స్యకారులు సైతం విష్ణు గీసిన గిరి దాటి వెంకయ్యను భుజానెక్కించు కొని మోస్తున్నారు. విచిత్రమైన పరిణామం ఇది. అల్లూరు ఎన్నికల చరిత్రలో మొదటి సారిగా పట్టపు పాళేలు దుర్గాయి వేసి, ఓట్లేసే సాంప్రదాయానికి స్వస్తి పల్కాయి.

ఇంకొక ప్రక్క అల్లూరు టౌన్‌లో శ్రీ అల్లంపాటి సీతారామి రెడ్డి గారి బిజెపి అభ్యర్థిత్వం విష్ణు ఓట్లకు గండి పెడుతున్నది. దీనివల్ల తెలుగుదేశం ఓట్లు కూడా చీలి పోతున్నాయి. హరిజనులలో ఒక వర్గం విష్ణుకు కొత్తగా వచ్చి కలిసినా, ఎప్పుడూ కనిపెట్టుకొని వుండే గిరిజనులు దూరమై పోయారు.

> పెద్దపెద్ద వాళ్లు వద్దుబాబో అన్న కోవూరులో ధైర్యంగా పోటీకి దిగి, ఒంటరిగా పోరి, కాంగ్రెస్ చావ లేదని నిరూపిస్తు న్నాడు దేవకుమార్ రెడ్డి

అనారోగ్యం విష్ణు ప్రచార రథానికి బ్రేకులు వేస్తున్నది. వెంకయ్యతో సమంగా ఆయన ఓటర్లను కలువ లేక పోతున్నారు.

అల్లూరు మండలం ఇప్పటికీ విష్ణుకే మెజారిటీ ఇవ్వగలదని అంచనా. దగదర్తి, జలదంకిలోనూ అంతే. బోగోలు మండలంలో వెంకయ్య ముందు మిగుల్తాడు. ఎప్పుడూ లేనిది బెజవాడ సోదరులు ఈసారి బుచ్చిలో వెంకయ్యకు మనఃస్ఫూర్తిగా పని చేస్తున్నారు.

1991 పార్లమెంటరీ ఎన్నికల్లో అల్లూరులో తెలుగుదేశం అనూహితంగా నాలుగు వేల ఓట్ల మెజారిటీ సాధించింది. బిజెపికి 8500 ఓట్లు వచ్చాయి. సీతారామ రెడ్డి అల్లూరు టౌన్‌లో మరి రెండు వేలు అదనంగా రాబట్టుకున్నా విష్ణుకు సంకట స్థితే. కాని, అది పరుల ఎన్నిక, ఇది స్వంత ఎన్నిక. మత్స్యకారుల అలుకకు కారణం అన్వేషించి, వెంకయ్య పట్ల రైతాంగంలో వున్న భీతిని పెంచ గల్గితే విష్ణు కొద్ది తేడాతోనైనా బయట పడతాడు. ఏది ఏమైనా విష్ణును ఇంతగా చక్ర బంధంలో ఇరికించ గల్గిన వెంకయ్య గారి చాకచక్యం ఆశ్చర్య కరమైనది.

### పిల్లవాడు కాదు పిడుగు అన్పించిన దేవకుమార్

కోవూరులో తెలుగుదేశం విజయం గ్యారంటీగానే భావించాలి. అభ్యర్థి శ్రీ నల్లపరెడ్డి ప్రసన్న రెడ్డి తండ్రి చేసి వెళ్లిన మంచి పనుల పుణ్యమా అని సునాయాసంగా పదవి పొందుతున్నాడు. ఉప ఎన్నిక నాటికి, నేటికి ఆ నియోజక వర్గంలో పరిస్థితులు తల్లక్రిందులయ్యే పరిణామాలేవీ సంభవించలేదు.

అయితే కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు దేవకుమార్ రెడ్డి మాత్రం తన సత్తా ఏమిటో చూపిస్తున్నాడు. కోవూరు టిక్కెట్ ఇచ్చినా మాకు వద్దు బాబో అని పెద్ద పెద్ద నాయకులు దండం పెట్టి ప్రక్కకు తప్పుకుంటే, తాను ఆ సవాల్ స్వీకరించి ప్రసన్నకు చెమటలు పట్టించాడు. నామినేషన్ రోజే దేవకుమార్ రెడ్డి పట్ల జనంలో అభిమానం వ్యక్తమైంది. పోలింగ్ దగ్గర పడే కొద్దీ అది పెరుగుతున్నది తప్ప తగ్గడం లేదు. కాంగ్రెస్‌కు దూరను సందు లేని గ్రామాలలో కూడా ధైర్యంగా చొచ్చుకొని పోయి పార్టీ వుందన్పించాడు.

కోవూరు జనం తమ వద్దకు వినయంగా వచ్చి, ఓట్లభ్యర్థిస్తున్న దేవకుమార్ రెడ్డిని సానుభూతితో ఆదరిస్తే దేవకుమార్ రెడ్డి బయట పడే ఛాన్సు వుంటుంది. సామంతు సుబ్బారెడ్డి, గోపాల రెడ్డి అందుకు గట్టి కృషి చేస్తున్నారు. అటువంటి అద్భుతమే జరిగితే దేవకుమార్ రెడ్డి రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించిన వాడౌతాడు.

# పిల్లవాడైనా పిడుగు అన్పిస్తున్నాడు చేవూరు!

మాగుంట సుబ్బరామ రెడ్డి అంత తీవ్రంగా శ్రమించినా, డబ్బును మంచినీళ్ల వలె వెచ్చించినా కాంగ్రెస్ మెజారిటీ కరిగిపోయి, 3,600 ఓట్ల లోటు ఏర్పడింది. జానకిరాం ఇప్పుడీ

7 పేజీ కొరవ

లోటు పూడ్చుకొని గట్టెక్కాలి. అషామాషీ వ్యవహారమేమి కాదది. అయితే జానకిరాం ఎమ్మెల్యేగా ఈ ఐదేళ్లలో చాలా కష్టపడ్డాడు. గ్రామాలను అభివృద్ధి చేయడం తోపాటు, గ్రామ గ్రామంలో తన వర్గం అంటూ ఒకటి ఏర్పర్చు కోవడానికి విశ్వ ప్రయత్నం చేశాడు. అది ఎంత వరకు ఫలించిందో ఈ ఎన్నికతో తేలిపోవాలి.

ఎవరు గెలుస్తారో చెప్పడం మాత్రం కావడం లేదు పార్టీ విద్రో... [illegible]

ప్రోత్సహింప దగినవి కావని భావిస్తే, ఇక్కడ జానకి రాంను గెల్పించడమే ఉదయగిరి ఓటర్ల ధర్మం.

### యానాదిరెడ్డి గారు ఏ పాచిక విసుర్తారో?

కావలిలోనూ గెలుపు ఓటముల అంచనా అలివి కావడం లేదు. సాంప్రదాయంగా ఇది కాంగ్రెస్ నియోజక వర్గం; అందులోనూ యానాది రెడ్డి స్వంత రాజ్యం. 1978 నుంచి ఇప్పటి వరకు, మధ్యలో ఒక్కసారి తప్ప కలికి వారే ఇక్కడ ఎమ్మెల్యే. 1985లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్ఠగా తీసుకొని, ఏడుగురు మంత్రుల్ని కావలిలో మకాం పెట్టించి, డబ్బు గుమ్మరించి, హత్యా రాజకీయాలు కూడా నడిపి గందర గోళం సృష్టించినా, సాక్షాత్తు ముఖ్యమంత్రి

# ప్రజాసేవకుడే మాకు కావల్సిందని చాటి చెప్పండి!



డాక్టర్ సుందరరామరెడ్డినే
గెలిపించండి



వెనుకబడిన ప్రాంతమైన ఆత్మకూరుకు
సోమశిల కుడి, ఎడమ కాల్వలను సాధించి
రైతాంగం కడగండ్లను పోగొట్టి
నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం
కృషి చేస్తున్న

## ఆత్మకూరు నియోజక వర్గ ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి

## డాక్టర్ బి. సుందరరామరెడ్డి గారికి

## హస్తం గుర్తు పై



ఓటు ముద్ర వేసి
అఖండ విజయాన్ని
చేకూరుద్దాం.

వెన్నుపోటును ఆపండి - కలసికట్టుగా కృషి చేయండి - విజయంమనదే!

- వాసిలి సుందరబాలయ్య

# అందరికీ అందుబాటైన వ్యక్తికే మీ ఓటు !



ఉన్న మాట ముఖాన చెప్పడం

నిజాన్ని నిష్కర్షగా పల్కడం

నిప్పు లాంటి నిజాయితీతో బ్రతకడం

ప్రజల కష్టాలు అర్థం చేసుకోవడం

అందరి మేలు ఎల్లవేళలా కోరడం

నలుగురికి తలలో నాల్కగా మెలగడం

ఈ అర్హతలన్నీ వున్న నిగర్వి

కావలి నియోజకవర్గ ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి

## కలికి యానాది రెడ్డి గారికి



## హస్తం గుర్తు పై



మీ ఓటు ముద్ర వేసి

విజయాన్ని చేకూర్చండి

నియోజకవర్గ ప్రతిష్ఠను పెంచండి

పోలింగ్‌తేది : 1-12-1994

- గ్రంధి యానాదిశెట్టి

# అభినవ 'అభిమన్యుడు' పెంచలయ్య

# ఆధునిక చరిత్ర సృష్టిస్తాడు!



సూళ్లూరుపేట నియోజకవర్గం అంతా
కాకులు దూరని కారడవులే కాదు -
మానవమాత్రులు పోలేని దీవుల ప్రాంతం-
చీకటి, బీదరికం, ఒంటరితనం,
తాండవిస్తున్న మనుషులు నివసిస్తున్న ప్రాంతం
తనకు దొరికిన ఐదేళ్ల
అతి కొద్ది కాలం - ఏ ప్రజానాయకుడూ
చేయలేనంత అభివృద్ధి -
దీవులకు పోయేందుకు వీలున్న చోట రోడ్లు,



లేని చోట్ల పడవలు, పక్కా గృహాలు,
ఆసుపత్రులు, ఒకటేమిటి మందిలో
ఒకడై తాననుభవించిన వేవీ తననెన్నుకున్న
వారనుభవించగూడదని పట్టుదలతో ఎన్నో
అభివృద్ధి కార్యక్రమాలు చేశాడు, చేస్తున్నాడు



వర్గాలు ముఖ్యమా? 'సారా'లు ముఖ్యమా?

*చిత్రాలు ముఖ్యమా? ఆలోచించండి, తిరిగి ఆలోచించండి*

సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలారా
పసల పెంచలయ్యను గెలిపించండి
నియోజకవర్గ అభివృద్ధికి చోటివ్వండి!

## అనునిత్యం మన వెన్నంటి సేవ చేసే అభ్యర్థి కావాలా?
## నియంతృత్వ ధోరణిగల పార్టీ అభ్యర్థి కావాలా?



సర్వేపల్లి నియోజక వర్గ ఓటరులారా ఆలోచించండి!

మర్లా మర్లా ఆలోచించండి!!

చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొని లాభం లేదు.

నిరాడంబరుడైన ప్రజాసేవకుడు, నిజమైన కాంగ్రెస్ కార్యకర్త, సర్వేపల్లి నియోజక వర్గ ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి





# సి.వి. శేషారెడ్డి గారికి
# హస్తం

గుర్తుపై మీ ఓటు ముద్రవేసి విజయం చేకూర్చ ప్రార్థన.

బడాబడా నాయకుల ధనమదంతో కళ్లు కనపడని వెన్ను పోటుదార్లను ధైర్యంగా ఎదుర్కొని,

వైషమ్యాలు ప్రక్కన పెట్టి ఇందిరా కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు

హృదయపూర్వకంగా పనిచేయండి మన శేషన్నను గెలిపించండి.

పోలింగ్ తేది : **1-12-1994.**

**V.** శ్రీనివాసులురెడ్డి.

# విజ్ఞులైన వెంకటగిరి ఓటర్లకు మనవి



భారతమాత దాస్య శృంఖలాలను ఛేదించిన 110 సంవత్సరాల చరిత్రగల కాంగ్రెస్, దేశ పురోభివృద్ధి - దేశ సమైక్యతే ధ్యేయంగా గల కాంగ్రెస్, కుల, మత, వర్గ రాహిత్యానికి పాటు పడుతున్న కాంగ్రెస్, అంతః శతృవులు - బాహ్య శత్రువులతో హోరా హోరీగా పోరాడుతున్న కాంగ్రెస్,

గత ఐదేళ్లలో శాసన సభ్యుడిగా యే ప్రజా ప్రతినిధి చేయలేని అభివృద్ధిని వెంకటగిరి నియోజక వర్గానికి చేసి నిజమైన ప్రజా ప్రతినిధి అని నిరూపించుకున్న

## నేదురుమల్లి జనార్ధనరెడ్డి గార్కి





మీ అమూల్యమైన

ఓటును

## హస్తం

గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించ ప్రార్ధన.



వెన్నుపోటు దార్లకు వెన్నివ్వకండి.

ఇందిరా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు

హృదయపూర్వకంగా పనిచేయండి.

మన జనార్ధనరెడ్డిని మర్లా గెలిపించుకుందాం!

వెంకటగిరిని సర్వతోముఖాభివృద్ధిని చేసుకుందాం!!

- చెలికం శంకరరెడ్డి